మీ వార్త మాకు పంపండి: 92949 92992

10.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 59

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 6

# కరీంనగర్‌పై..

# టీడీపీ నజర్?



## జిల్లాకు చెందిన నేతకే రాష్ట్ర అధ్యక్ష పదవి?




TELANGANA CAPITAL EXCLUSIVE

- బీఆర్ఎస్ అసంతృప్తులపై స్పెషల్ ఫోకస్
- ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు
- తెలంగాణలో పార్టీ బలోపేతంపై ఆలోచన
- గతంలో ఇక్కడి నేతలే రాష్ట్ర పార్టీలో కీ రోల్
- వారందరినీ పార్టీలోకి ఆహ్వానించేందుకు కార్యాచరణ

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

ఐదేళ్ల తరువాత ఏపీలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు తెలంగాణపై ఫోకస్ పెట్టారా..? ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆయన తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించబోతున్నారా..? రాష్ట్రంలో తుడిచిపెట్టుకోపోయిన పార్టీకి కొత్త జవసత్వాలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నారా..? అందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ నేతల పేర్లను ఇప్పటికే నోటిపై చేశారా..? మరోసారి ఉమ్మడి జిల్లాకు చెందిన నేతకే పార్టీ పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ఇన్నాళ్లు రాష్ట్రంలో పేరే వినిపించని పార్టీకి కొత్త ఊపిరి పోసేందుకు అధినేత సిద్ధమైనట్లు సమాచారం. ఒకవేళ అదే జరిగితే జిల్లా నుంచి ఏయే నేతలు తెలుగుదేశం పార్టీలోకి వెళ్తారా అనే చర్చ ప్రస్తుతం నడుస్తోంది.

2

# కరీంనగర్‌పై టీడీపీ నజర్..?

- బీఆర్ఎస్ అసంతృప్తులపై స్పెషల్ ఫోకస్
- ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు
- తెలంగాణలో పార్టీ బలోపేతంపై ఆలోచన
- గతంలో ఇక్కడి నేతలే రాష్ట్ర పార్టీలో కీ రోల్
- వారందరినీ పార్టీలోకి ఆహ్వానించేందుకు కార్యాచరణ
- త్వరలో జిల్లాకు చెందిన వ్యక్తికే రాష్ట్రాధ్యక్ష పదవి..?




(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)
ఐదేళ్ల తరువాత ఏపీలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు తెలంగాణపై ఫోకస్ పెట్టారా..? ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆయన తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించబోతున్నారా..? రాష్ట్రంలో తుడిచిపెట్టుకోపోయిన పార్టీకి కొత్త జవసత్వాలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నారా..? అందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ నేతల పేర్లను ఇప్పటికే నోటిపై చేశారా..? మరోసారి ఉమ్మడి జిల్లాకు చెందిన నేతకే పార్టీ పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ఇన్నాళ్లు రాష్ట్రంలో పేరే వినిపించని పార్టీకి కొత్త ఊపిరి పోసేందుకు అధినేత సిద్ధమైనట్లు సమాచారం. ఒకవేళ అదే జరిగితే జిల్లా నుంచి ఏయే నేతలు తెలుగుదేశం పార్టీలోకి వెళ్తారా అనే చర్చ ప్రస్తుతం నడుస్తోంది.

## అధ్యక్షుడి కోసం వేట..

కొంతకాలంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడు లేదు. ఆ కుర్చీ ఇప్పటికీ ఖాళీగానే ఉంది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా చంద్రబాబు తొలుత తీసుకునే నిర్ణయం టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు ఎవరు అన్నదేనని తెలంగాణ టీడీపీ వర్గాలు చెప్తున్నాయి. ఇప్పటికే ఈ పదవిలో ఎవరిని కూర్చోబెట్టాలని అన్న అంశంపై కసరత్తులు చేస్తున్నారు. కాకపోతే సదరు నేతలపై పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు సేకరించే విధంగా కూడా చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆయన తెలంగాణలో ఉన్న టీడీపీ నేతలతో భేటీ కానున్నారని, వారితో పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యాచరణపై చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు వివరిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీని బలమైన పార్టీగా మార్చడమే చంద్రబాబు టార్గెట్ అని చర్చ తీవ్రంగానే జరుగుతోంది.

## విడిపోయాక గడ్డు పరిస్థితులు

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణలో టీడీపీ బాగా బలహీన పడింది. ఒకానొక సందర్భంలో అసలు తెలంగాణలో టీడీపీ ఉందా అన్న అనుమానాలు కూడా వచ్చాయి. 2019లో ఆంధ్రలో టీడీపీ 23 స్థానాలకే పరిమితం కావడంతో తెలంగాణలో టీడీపీ భూస్థాపితం అయిపోయిందని అంతా చర్చించుకున్నారు. కానీ.. ఆంధ్రలో తప్పకుండా ఘన విజయం సాధిస్తామన్న ధీమా టీడీపీ స్వరంలో వినిపిస్తోంది. అదే ఊపులో తెలంగాణలో కూడా పార్టీని తిరిగి ఉనికిలోకి తీసుకురావాలని చంద్రబాబు తాపత్రయపడుతున్నట్లు పార్టీ వర్గాలు వివరిస్తున్నాయి. అందులో భాగంగానే అతి త్వరలోనే తెలంగాణలో టీడీపీ తన కార్యాచరణను ప్రారంభించనున్నట్లు సమాచారం.

## కేంద్రంలో, ఏపీలో కీ రోల్

ఎప్పుడూ లేనంత భారీ సీట్లతో ఈసారి తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో విజయాన్ని అందుకుంది. ఎన్నడూ లేనట్లుగా ఎంపీ సీట్లను సైతం కైవసం చేసుకుంది. దాంతో ఇప్పుడు కేంద్రంలోనూ చంద్రబాబు పాత్ర కీలకంగా మారింది. ఇక ఏపీలో ఎలాగూ అధికారంలో చేపట్టబోతున్నారు. అందుకే.. ఇక తెలంగాణలోనూ టీడీపీ జెండా ఎగురవేయాలని చంద్రబాబు ఆలోచనతో ఉన్నారని టాక్. ఎలాగూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకూ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. దాంతో ప్రత్యామ్నాయ శక్తిగా టీడీపీని చేర్చాలని భారీ ఎత్తున కసరత్తు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా చెప్పాలంటే గతంలో టీడీపీలో కొనసాగిన చాలా మంది ముఖ్యనేతలు ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్నారు. వారందరినీ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించేందుకు రెడీ అవుతున్నట్లుగా సమాచారం. ఏపీలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక వెంటనే తెలంగాణపై ఫోకస్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది.

## ఉమ్మడి జిల్లా నేతకు పార్టీ చీఫ్..?

గతంలో ఉమ్మడి కరీంనగర్‌కు చెందిన నేతనే పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగారు. అందుకే.. ఇప్పుడు అధినేత ఉమ్మడి కరీంనగర్ జిల్లాను టార్గెట్ చేసినట్లుగా సమాచారం అందుతోంది. మరోసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన నేతనే రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించేందుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పలువురి నేతలను ఫోన్‌లో సంప్రదించినట్లుగానూ గుసగుసలు వినిపిస్తున్నాయి. అధినేత ఫోన్‌కు వారు స్పందించి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ముందుకు వస్తారా..? లేదంటే ఇప్పుడు ఉన్న పార్టీలోనే కొనసాగుతారా..? అనేది ఆసక్తికరంగా మారింది.

## ఉత్తర తెలంగాణ నేతలే టార్గెట్..

ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి ఉత్తర తెలంగాణ కంచుకోటలా ఉండేది. ఇప్పుడు ఆయా పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్ నేతలంతా టీడీపీ నుంచి వలస వెళ్లినవారే. అందుకే ఇప్పుడు చంద్రబాబు దృష్టి కూడా ఉత్తర తెలంగాణపై పెట్టినట్లుగా తెలుస్తోంది. అందులోనూ వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ టీడీపీకి కంచుకోటలా ఉండేవి. ఉత్తర తెలంగాణపై చంద్రబాబుకు సైతం ఎనలేని ప్రేమ ఉండేదని సమాచారం. మొన్నటికి మొన్న ఢిల్లీలో బీజేపీ సమావేశానికి వెళ్లినప్పుడు సైతం తెలంగాణకు చెందిన ఎంపీలు చంద్రబాబుతో కలిసి మాట్లాడారు. ఆయన సైతం వారందరినీ దగ్గరికి తీసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకప్పుడు రాష్ట్రంలో పార్టీ పరిస్థితిని అవగతం చేసుకున్నారు.

## చరిత్రలో ఈరోజు (జూన్ 11 మంగళ వారం)

### సంఘటనలు

**1866:** ప్రస్తుత అలహాబాదు హైకోర్టు (ఆగ్రా హైకోర్టుగా) స్థాపించబడింది.
**1935:** అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలోని అల్పైన్ నగరంలో మొట్టమొదటిసారిగా ఎడ్విన్ ఆర్మ్‌స్ట్రాంగ్ అనే శాస్త్రజ్ఞుడు ఎఫ్.ఎమ్. రేడియో ప్రసారాన్ని ప్రజలకు ప్రదర్శించాడు.
**1963:** బౌద్ధ భిక్షువులపై జరుగుతున్న అమానుష దాడులకు నిరసనగా దక్షిణ వియత్నాంలోని సైగాన్ పట్టణపు కూడలిలో టాయ్ క్వాంగ్ డుచ్ అనే బౌద్ధ భిక్షువు నిప్పంటించుకొని నిలువునా దహనమయ్యాడు.
**1988:** లండన్‌లోని వెంబ్లీ స్టేడియంలో నెల్సన్ మండేలా 70వ పుట్టినరోజు వేడుకలు జరిగాయి.
**1988:** ఐ.ఎన్.ఎస్. సింధువీర్ (జలాంతర్గామి పేరు) భారతీయ నౌకాదళంలో చేరిన రోజు.
**1988:** సాధారణ ప్రజా లైసెన్సు (%ఠూా%) అనే పేరును మొట్టమొదటిసారి ఉపయోగించడం జరిగింది
**1998:** తొమ్మిది బిలియన్ల అమెరికా డాలర్ల ఖర్చుతో కాంపాక్ కంప్యూటరు కంపెనీ, డిజిటల్ ఎక్విప్మెంట్ కార్పోరేషనును కొనుగోలు చేసింది.
**2001:** ఓక్లహోమా బాంబు దాడిలో నిందితుడు టిమోతీ మెక్‌వీకు మరణశిక్ష అమలుపరిచారు.
**2010:** 19వ ప్రపంచ కప్ సాకర్ పోటీలు దక్షిణాఫ్రికాలో ప్రారంభమయ్యాయి.

### జననాలు

**1920:** మహేంద్ర, నేపాల్ రాజుగా పనిచేశారు (మ. 1972).
**1924:** అబు అబ్రహాం,ఒక భారతీయ వ్యంగ్య చిత్రకారుడు, పాత్రికేయుడు మరియు రచయిత.(మ.2002)
**1932:** ధారా రామనాథశాస్త్రి, సుప్రసిద్ధ నాట్యావధాని (మ.2016).
**1944:** మేకపాటి రాజమోహన రెడ్డి, భారత పార్లమెంటు సభ్యుడు. ఇతడు 14వ లోక్‌సభకు ఆంధ్రప్రదేశ్ లోని నరసారావుపేట లోక్‌సభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికయ్యారు.
**1947:** లాలూ ప్రసాద్ యాదవ్, బీహార్ రాజకీయ నాయకుడు.

### మరణాలు

**1963:** టాయ్ క్వాంగ్ డుచ్, దక్షిణ వియత్నాం బౌద్ధ భిక్షువు
**1979:** జాన్ వెయిన్, హాలీవుడ్ నటుడు (జ.1907).
**1983:** ఘనశ్యాం దాస్ బిర్లా, ప్రముఖ భారత పారిశ్రామిక వేత్త. (జ.1894)
**1987:** బి.ఎస్.మాధవరావు, ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త. (జ.1900)
**2001:** ఓక్లహోమా, నిందితుడు టిమోతీ మెక్‌వీ.
**2013:** భారతదేశ మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ నాయకుడు విద్యా చరణ్ శుక్లా మరణం.(జ.1929)

(సేకరణ: తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)

# నీట్ ఫలితాలపై విచారణ జరపాలి

## విద్యార్థి నేత జూపాక శ్రీనివాస్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని,ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని పి.డి.ఎస్.యు రాష్ట మాజీ అధ్యక్షుడు అడ్వకేట్ విద్యార్థి నేత జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విద్యార్థి నాయకుల సమావేశంలో జూపాక మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందని వారు అన్నారు. హర్యానా లోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్నం లీక్ అయ్యిందా..? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. 720 మార్కులకు గానూ నీట్ యుజి పరీక్షను పెన్, పేపర్ విధానంలో




నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, అటువంటి పరిస్థితిలో.. ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయి. కానీ ఈసారీ నీట్ యుజి పరీక్షలు కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ వివాదంపై తాజాగా ఎన్టీఎ వివరణ ఇచ్చిందని, కొన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణలో జాప్యం జరిగిందని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం అభ్యర్థులు హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారని, వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఇలా గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20 నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులూ ఉన్నారన్నారు. నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టిఎ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం ఎన్టిఎ స్పష్టత ఇవ్వలేదన్నారు. కేవలం కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాలలో కూడా చాలా సెంటర్లలో పేపర్ ఆలస్యంగా రావడం వల్ల విద్యార్థులు సమయం కోల్పోయారని పలువురు నిపుణులు పేర్కొంటున్నారన్నారు. గ్రేస్ మార్కుల ఇవ్వడంపై ఎన్టిఎ వివరణ సంతృప్తికరంగా లేదని, విద్యార్థులు ఎంత సమయం కోల్పోతే ఎంత గ్రేస్ మార్కులు ఇచ్చారో ప్రతిపాదిక వివరించాలని వారు డిమాండ్ చేశారు. నీట్ యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టిఎ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు. ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ పరీక్షలో కొన్ని కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు అనుమానం వ్యక్తం అయిందన్నారు. హర్యానాలో ఓ పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో మాస్ కాపీయింగ్ జరిగిందన్న ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతున్నది. యాధృచ్చికంగా ఇలా జరిగే అవకాశం ఉండదని, మాస్ కాపీయింగ్ లేక పేపర్ లీక్ అయితే తప్ప ఇలా ఒకే సెంటర్లో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థులు పూర్తి మార్కులు వచ్చే అవకాశం ఉండదని పేర్కొన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు నీట్ యుజి పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘన నివాళులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బెజ్జంకి మండల ప్లస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రిక రంగంలో పెను మార్పులను తీసుకొచ్చిన రామోజీరావు సేవలను కొనియాడారు. ఆయన మరణం పత్రికా రంగానికి తీరనిలోటునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూట్ల సూర్యప్రకాష్, వివిధ సంఘాల నాయకులు రావుల నరసయ్య, బోనగిరి మహేందర్, రూపేష్, పరశురాములు, మానాల రవి, మధు, రోడ్డ మల్లేశం, నారెడ్డి సుదర్శన్ రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మహేష్, సతీష్, సంతోష్, మల్లేష్, ఆరేటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో సంబురాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా మూడవ సారి ప్రమాణ స్వీకారం, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రి వర్గంలో చోటు దగ్గడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి స్వీట్స్ పంచిపెట్టారు. దేశ ప్రధాని మోడీకి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గారికి కోనరావుపేట బీజేపీ మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె రాంచంద్రం,ఉప అధ్యక్షులు మొత్కు మోహన్, ప్రధాన కార్యదర్శి



బొల్లారం తిరుపతి, బీజేవైఎం అధ్యక్షులు భైరగోని సురేష్,బూత్ అధ్యక్షులు చింతల పర్శరాములు, నోముల భాస్కర్ రెడ్డి,ఎగ్గె మల్లేశం, నేరెళ్ల లింబయ్య, జైహింద్ రెడ్డి, చల్ల జితేందర్ రెడ్డి,పని మల్లేశం,పొన్నం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి శ్రేణుల సంబరాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడంతో మండల బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ప్రధానిగా మోడీ,కేబినెట్ మంత్రిగా కిషన్ రెడ్డి,సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయడంతో బీజేపీ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.మోడీ నాయకత్వంలో దేశంతో పాటు రాష్ట్రాభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మామిడి హరీష్, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,శ్రీకాంత్,శ్రీను ,రమణారెడ్డి,రాజు, మ్యాకల మల్లేశం,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** నేషనల్ ఎంట్రన్స్ కం ఎలిజిబులిటీ టెస్ట్ నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధోనే శరత్ చంద్రను బెజ్జంకి మండల బీఆర్ఎస్ నేతలు పలువురు సోమవారం సన్మానించారు. శరత్ చంద్రకు నీట్ లో 720 మార్కుల గాను 568 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 94 . 89 శాతంతో ఉత్తమ ప్రతిభ కనబరచిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పలువురు పాపయ్యపల్లి గ్రామంలోని దోనె వసంత ప్రభాకర్ రావు ల ద్వితీయ కుమాడైన శరత్ ను శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు లింగాల లక్ష్మణ్, గుబిరె మల్లేశం , బండి రమేష్, పెద్దన్న శ్రీధర్, దోనే ప్రభాకర్, లింగారావు తదితరులు ఉన్నారు.






# ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి

## డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా సిరిసిల్లను నిలపాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** యువత చెడు మార్గాలని వీడి ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఈ నెల 13 న నిర్వహించనున్న జాబ్ మేళా లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు చేపడుతున్న కార్యక్రమాలను యువత విన్యోగించుకోవాలన్నారు. విలాసాలకు అలవాటుపడి జులాయిగా తిరుగుతున్న యువకులు సన్మార్గం వైపు నడిచేలా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.13 వ తేదిన కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా లో 60 కంపెనీలు పాల్గొంటున్నాయి అని సుమారు 1000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి అనిఅన్నారు.కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు.వెబ్ సైట్ లో తమ పేరు నమోదు చేసుకొని ఇంటర్వ్యూ కు హాజరు కావాలని కోరారు.

# అత్యాచారయత్నం కేసులో ఒకరికి జైలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** బాలికపై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 2000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు పట్టణ సి.ఐ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ రఘుపతి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన 10 సంవత్సరాలు బాలికపై 2023 సంవత్సరంలో ఒంటరిగా ఇంటికి వెళ్ళుచున్న సమయంలో రాజీవ్ నగర్ కు చెందిన కొండ రాహుల్ అనే వ్యక్తి బాలికను అత్యాచారం చెయ్యాలనే ఉద్దేశంతో అట్టి పాపను పక్కనే వున్న సంది లోకి తీసుకొని వెళ్ళి ఆమెపై అత్యాచారనికి పాల్పడగా ఆ పాప అతని నుండి తప్పించుకొని వచ్చి వాళ్ళ తాతకు జరిగినా సంఘటన గురించి చెప్పగా అతను ఇంటికి తీసుకొని వెళ్ళి వాళ్ళ తల్లికి అప్పగించి జరిగినా సంఘటన గురించి తల్లికి చెప్పగా పాప యొక్క తల్లి సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిందని పాప తల్లి పిర్యాదు మేరకు అప్పటి సిరిసిల్ల పట్టణ సీఐ అనిల్ కుమార్ నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారని తెలిపారు.ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పి.పి. పెంట శ్రీనివాస్ వాదించగా, కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్లు మహేందర్, డి.నరేందర్, లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష జరిమాన విధించినట్లు తెలిపారు.

# జాజుల జన్మదిన వేడుకలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు డు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకల ను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లో తెలంగాణ చౌక్‌లో బీసీ సంక్షేమ, అనుబం ధ సంఘాల నేతలు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ బీసీల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తన పోరాటాల వలన బీసీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేశారని అన్నారు.ఇట్టి వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారని తెలిపారు.బీసీ కులగనన చేయాలని చట్ట సభల్లో జనాభా దామా షా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పా టుకు పోరాటం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్ ఆనంద్,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్లు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** రేకుర్తిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ డాక్టర్ భాస్కర్ మదేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు సోమవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ కే.లక్ష్మికిరణ్ ఐఎస్ఓ క్వాలిటీ సర్టిఫికెట్లను అందజేశారు. సర్టిఫికెట్లు ఛైర్మన్ కొండ వేణు మూర్తికి అందించారు. అడిషనల్ కలెక్టర్ ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించారు. ఆధునిక పరికరాలను వాటి పనితీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్ కొండ వేణు మూర్తి, కోల అన్నారెడ్డి, శివకాంత్, వినోద్ పాల్గొన్నారు.





# బండి పదవి రావడంపై స్వీట్లు పంపిణీ

**తెలంగాణా క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా మూడవ సారి ప్రమాణ స్వీకారం మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రి వర్గంలో చోటు దగ్గడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బెజ్జంకి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి స్వీట్స్ పంచిపెట్టారు. దేశ ప్రధాని మోడీకి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి బెజ్జంకి మండల బీజేపీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం బెజ్జంకి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో జరగగా సంగ రవి, దొమ్మటి రాములు, బండిపల్లి సునీత, శీలం వెంకటేశం, ఐలేని భాస్కర్ రెడ్డి , బోనగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# కౌశిక్ రెడ్డిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కోహెడ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో స్ధానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎస్ఐ సీ.తిరుపతికి రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌పై నిరాదరణ ఆరోపణలు చెస్తూ గౌరవానికి భంగం కలిగించె విధంగా మాట్లాడిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ టిపిసిసి ఓబిసి రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు చేశారు . ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ ఇంకో సారి బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి బిసి నాయకుడు పోన్నం ప్రభాకర్ కు రాష్ట్రంలో వస్తున్నా ఆదరణ చూసి ఓర్వలేక చౌక బారు ఆరోపణలు చేస్తూ, కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావు దగ్గర హైలెట్ రాజా అని పేరు తెచ్చుకోవడానికి పాడి కౌశిక్ రెడ్డి, ఎది పడితే అది మాట్లాడితే చూస్తు, ఊరుకునే ప్రసెక్తే లేదని, ఆలోచించి మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శనిగరం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల యాదగిరి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గూడ స్వామి , కాంగ్రెస్ పార్టీ తంగళ్ళ పల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పులి రాజు గౌడ్ , యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ ప్రెసిడెంట్ గాడిచర్ల సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బందెల బాలకిషన్ , బండి రవిందర్ గౌడ్, గాజుల వెంకటెశ్వర్లు ,చుక్కా అశోక్ ,వేణు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ అధికారులు దృష్టి సారించాలి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** అధికారులు గ్రామాలలో లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ నీటిపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఎంపీపీ జవ్వాజి హరీష్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఎంపీపీ హరీష్ అధ్యక్షన మిషన్ భగీరథ, బడిబాటపై రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరీష్ మాట్లాడుతూ 12 తేదీ నుండి బడులు పున ప్రారంభమవుతున్నాయి కావున బడి వీడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా అధికారులు ఆయా గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ సుధారాణి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## అవగాహన లేక మోసపోతున్న విద్యార్థులు

విద్యార్థులు అవగాహన లేక మోసపోతున్నారు. జూనియర్ కళాశాలలు లక్షల రూపాయలు ఫీజుల పేరిట దండుకోవడమే కాక మెటీరియల్ ధోబీ, డ్రెస్, కాషన్ డిపాజిట్ పేర్లతో ఒక్కో కలశాల 20వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కళాశాలలు ఆరువేల నుండి పది వేల వరకు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తూ అవి ఫీజులో తీసేయకుండా ఆ ఫీజులో కోట్ల రూపాయలు కాజేస్తున్నారు. ఒక్కసారి కళాశాలలో అడ్మిషన్ ఫీజు చెల్లించమో అవి తిరిగి ఇవ్వరు. అంతే కాదు కళాశాలలో చేరే అప్పుడు సుమారు నాలుపై శాతం ఫీజు చెల్లించాలి. విద్యార్థి రెండు రోజులు ఉండి మూడవ రోజు ఉండరు అంటే వారు కట్టిన ఫీజు నుండి ఉదాహరణకి 40 వేల రూపాయలు విద్యార్థి చెల్లిస్తే అడ్మిషన్ మరియు ఇతర ఫీజులు పోను కేవలం ఆ విద్యార్థికి 10 వేల రూపాయలు తిరిగి ఇస్తున్నారు. కొన్ని కళాశాలల్లో మధ్యలో వెళ్లిపోతే రెండు సంవత్సరాల ఫీజు చెల్లిస్తామని బాండ్లు రాసుకుంటున్నారు. ఇవన్నీ దోపిడీలు చాలాయన్నట్టు చివరికి విద్యార్థికి వచ్చే రెండు వేల రూపాయలు కూడా తీసుకోవడం చూస్తే కొన్ని యాజమాన్యాలు చివరికి ఫినాయల్ కూడా వదిలేలా లేరు.




(తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్)

జిల్లాలోని ప్రముఖ జూనియర్ కళాశాలలు విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా డబ్బులు సరిపోవన్నట్టుగా విద్యార్థికి ప్రభుత్వం ఇచ్చే రెండు వేలను సైతం వదిలిపెట్టడం లేదు. రెండు వేలు అని లైట్ తీసుకునేరు.. కరీంనగర్‌లోని ప్రముఖ కళాశాలలు సంవత్సరాని కి కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చి కళాశాల అకౌంట్స్‌లో పడుతుంది. సుమారు ఆ కళాశాలలో సంవత్సరానికి పది వేల మంది విద్యార్థులు విద్యా అభ్యసిస్తున్నారు. సుమారు వందలో ఎనభై శాతం మంది విద్యార్థులు స్కాలర్ షిఫ్ అప్లయ్ చేసుకుంటారు. విద్యార్థి స్కాలర్ షిప్ అప్లయ్ చేసుకుంటే కళాశాలలకు డైరెక్ట్‌గా ఆర్‌టిఎఫ్ వస్తుంది. అది కళాశాల యాజమా న్యాలు విద్యార్థి చెల్లించే ఫీజు నుండి సంవత్సరానికి సుమారు రెండువేల రూపాయలు కళాశాల యాజమాన్యం విద్యార్థికి చెప్పి తీసేయాలి. కానీ విద్యార్థికి చెప్పకుండా సుమారు ప్రముఖ కళాశాలలు సంవత్సరానికి సుమారు రెండు కోట్ల రూపాయలు గత పది సంవత్సరాల నుండి కాజేస్తున్నారు.

### విద్యార్థుల్లారా ప్రశ్నించండి

ప్రముఖ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు మీకు రావలసిన ఫీజు రీయంబర్స్‌మెంట్ నాలుగు వేల రూపాయలు తిరిగి ఇవ్వాలని మీరు విద్య అభ్యసించిన కళాశాలలో అక్కడి యాజమాన్యాన్ని అడిగితే మీకు వారు డబ్బులు తిరిగి ఇస్తానని ఒక వేళ ఇవ్వని యాడల లేదా మీకు వీలు కాక పోయిన మీ సమాచారం మీ కళాశాలలో మీరు కట్టిన ఫీజు రసీదులు పెట్టిన మేము కళాశాలపై ఫిర్యాదు చేసి మీకు డబ్బులు ఇప్పిస్తామని తెలియజేస్తున్నాం. మీరు మాకు ఫిర్యాదు చేయాల్సిన నెంబర్ 7382966661 ను సంప్రదించండి.




### విద్యార్థుల సొమ్ముతో యాజమాన్యాల జల్సాలు

విద్యార్థులనుండి లక్షల రూపాయలు ఫీజులు దండు కుంటూ జాబ్ గ్యారంటీ స్కీమ్‌ల ద్వారా కోచింగ్ సెంటర్ల పేరుతో కోట్ల రూపాయలు దండుకుంటూ లాగ్జరీ విల్లాలు, భూములు, భవనాలు, కార్లు, రిసార్ట్ లలో మందు పార్టీలు, అక్రమ సంబంధాలు పెట్టుకోవడమే కాదు చెప్పేది శ్రీరంగ నీతులు దూరేది ఏవో గుడిసెలు అన్నట్టు 80 శాతం మంది ఇలానే తయారు అయ్యారు. గత పదిహేను సంవస్సరాల క్రితం ఉండే యజమానులు అనే వారు విద్యా వ్యాపారంలా కాకుండా సేవలా చేసే వారు. ప్రస్తుతం వీరు చేయని పనులు లేవని కళాశాలల్లో మందు విందు చిందు పార్టులు చేసుకోవడమే వీరి అనవాయితీగా మారిందని అంటున్నారు. కొన్ని యాజమాన్యాలు కళాశాలల్లో రక్తచరిత్ర సినిమా లెవల్లో ఫైటింగ్‌లు అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. సంఘాలు పేపర్లను అధికారులను ప్రతి ఒక్కరినీ మ్యానేజ్ చేసుకుంటూ వారు ఆడిందే ఆట పాడిందే పాటలా నడుపుతున్నారు. గత 5 సంవత్సరాల క్రితం ఐదు లక్షలు ఇన్ కం టాక్స్ కట్టని కొంత మంది కోట్ల రూపాయల భూములు భవంతులు నిర్మిస్తున్నారు. కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు. వీరు కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న సిబ్బంది కి మాత్రం చాలీచాలని జీతాలు ఇస్తున్నారు. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాథుడే కరువయ్యాడు.

## అధికారుల ప్రేక్షక పాత్ర

ప్రముఖ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు అధికారులను వారి చెప్పు చేతల్లో పెట్టుకుంటున్నారని విద్యార్థి నేతలు చెపుతున్నారు. ఇటు బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ అధికారులు అటు బీసీ, ఎస్సీ వెల్ఫర్ అధికారులు జూనియర్ కళాశాలలు చేసే అక్రమాల్లో పాల్పంచుంకుంటున్నారు. విద్యార్థులు విద్యార్థి నేతలు పిర్యాదులు చేసిన కళాశాలలకు సమాచారం చేరవేసి వాళ్లు జేబులు నింపుకుంటున్నారు. తప్ప పేద విద్యార్థులకు న్యాయం జరగడం లేదు. కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాన్ని మేము పూర్తి ఫీజు చెల్లించాము మేము కట్టిన ఫీజు పోను ప్రభుత్వం నుండి వచ్చిన నాలుగు వేల రూపాయలు మాకు తిరిగి ఇవ్వాలని కోరినా యాజమాన్యం చుట్టూ తిరిగి చెప్పులు అరుగుతున్నవి కానీ తిరిగి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఒక కళాశాల పది సంవత్సరాల నుండి పది కోట్లకు పైగా వారి ఖాతాలకు వచ్చాయని.. అయినా విద్యార్థులకు తిరిగి ఇవ్వకపోగా అధికారులతో కుమ్మక్కై ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకొని ప్రభుత్వం ఈసారి చర్యలు తీసుకొని విద్యార్థులకు వారు చెల్లించిన డబ్బు తిరిగి చెల్లిస్తారో లేదో చూడాలి.



TELANGANA CAPITAL
cinema

# విష్ణుప్రియ గ్లామర్

తెలుగు టెలివిజన్ మరియు సోషల్ మీడియా ప్రపంచంలో చైతన్యం, ఆకర్షణకు పర్యాయపదంగా విష్ణు ప్రియా భీమినేని మారింది. యాంకర్, యూట్యూబర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆమె ఎంగేజింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ మరియు ఇన్ఫెక్షియస్ ఎనర్జీకి పేరుగాంచిన విష్ణు ప్రియ త్వరగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. సంవత్సరాలుగా, ఆమె వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో గణనీయమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది, అక్కడ ఆమె తన ఇంద్రియ మరియు స్టైలిష్ లుక్‌లతో తన అభిమానులను ఆశ్చర్యపరుస్తూనే ఉంది. ఆమె ఫ్యాషన్ ఎంపికలు మరియు స్టైలింగ్ తరచుగా ఆమె అనుచరుల మధ్య తరంగాలను సృష్టిస్తాయి, ఆమె ఈ ప్రాంతంలో అత్యంత ప్రభావవంతమైన డిజిటల్ వ్యక్తిత్వాలలో ఒకటిగా నిలిచింది.

